ప్రజాశక్తి

బుధవారం 5 ఏప్రిల్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉక్కు పరిరక్షణ నినాదంతో ఢిల్లీకి..!

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై బుధవారం జరగనున్న ఛలో డిల్లీ మహా ప్రదర్శనలో పాల్గొనేందుకు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి కార్మికులు రైలులో తరలివెళ్లారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి దువ్వాడ రైల్వే స్టేషన్‌లో 'సేవ్ వైజాగ్ స్టీల్' ప్లకార్డులను ప్రదర్శించారు. స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, టివికె.రాజు ఢిల్లీ వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించారు. ఉక్కు కార్మికులకు వీడ్కోలు పలికిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేడు విశాఖకు చంద్రబాబు

◆ ఉత్తరాంధ్ర జిల్లాల నేతలతో సమీక్షా సమావేశం ◆ 11 అంశాలపై అజెండాల వారీగా చర్చ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర నుంచి సమీక్షా సమావేశాలకు తెర తీసింది. జోన్-1 అంటే ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నంకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకూ పిఎం.పాలెంలోని వి.కన్వెన్షన్ హాల్‌లో పార్టీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఈ సమావేశంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభోపన్యాసం చేయనున్నారు. దాదాపు రాత్రి వరకూ ఈ సమావేశం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉదయం 10 నుంచి 11 గంటల వరకూ ప్రతినిధుల నమోదు, ఆ తర్వాత వేదికపైకి అతిథుల ఆహ్వానం, ఎన్‌టిఆర్‌కి నివాళి, తెలుగుతల్లి గీతాలాపన ఉంటాయి. అనంతరం 11 నుంచి 11.20 మధ్య రాష్ట్ర అధ్యక్షులు, జోన్ ఇన్‌ఛార్జ్ ఉపన్యాసం ఉంటాయి. 11.20 నుంచి 11.30 గంటల వరకూ మిగతా 2లో..

టిడిపి సమావేశం జరిగే వి.కన్వెన్షన్ సెంటర్ ఇదే..

అప్పన్న చందనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

◆ సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత

◆ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, సింహాచలం

ఈ నెల 23న జరిగే సింహాచల అప్పన్న నిజరూప దర్శనం చందనోత్సవ యాత్రకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23న తెల్లవారుజాము మూడు గంటలకు సింహాచల చందనోత్సవ మొదటి దర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులందరికీ సంతృప్తిగా దర్శనం కలిగేలా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. వేలాది సంఖ్యలో భక్తులు సింహగిరికి రానున్నారని, మిగతా 2లో..

మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

వేతన ఒప్పందం అమలు చేయాలి

▶ వార్త 4లో..

రేషన్ పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు

▶ వార్త 2లో..

ప్రగతి పథంలో వాల్తేరు రైల్వే డివిజన్

రికార్డు స్థాయిలో రూ.9294.60 కోట్లు ఆదాయార్జన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు రైల్వే డివిజన్ గడిచిన ఆర్థిక సంవత్సరంలో రికార్డ్ స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించింది. ఎన్నడూ లేని విధంగా 9.36 శాతం వృద్ధితో రూ.9294.60 కోట్లు నికర ఆదాయం గడిచింది. అందులో సరుకు రవాణా ద్వారా 8389.48 కోట్లు, ప్రయాణికుల రవాణా ద్వారా రూ.714.81 కోట్లు, టికెట్ చెకింగ్ ద్వారా రూ.29.45 కోట్లు, క్యాటరింగ్ ద్వారా రూ.7.06 కోట్లు వచ్చాయి. ఈ వివరాలను డిఆర్‌ఎం అనుప్ సత్పతి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఈ వివరాలు ఆయన మాటల్లోనే..

అభివృద్ధి కార్యక్రమాలు

'గడిచిన ఆర్థిక సంవత్సరంలో 400 ప్రత్యేక రైళ్లు వేశాం. బిఎస్‌ఎఫ్ వారికి 4, ఆర్‌ఆర్‌బికి 1, ఎన్నికలకు 1, ఇతర కార్యక్రమాలకు మూడు రైళ్లు నడిపాం. విశాఖపట్నం, విజయనగరం, రాయగడ రైల్వే స్టేషన్లలో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఏడు ప్లాట్‌ఫారాల్లో ఎస్కలేటర్లు ఏర్పాటు చేశాం. సింహాచలం, మర్రిపాలెం, పెందుర్తి, చీపురుపల్లి, అరకు, ధమన్‌జోడి, జగదల్పూర్ స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. డివిజన్‌లోని తొమ్మిది స్టేషన్లలో నూతన పార్కింగ్ సౌకర్యాలు కల్పించాం. విశాఖపట్నం, విజయనగరం, దువ్వాడ స్టేషన్లలో ప్రీపెయిడ్ వెయిటింగ్ హాళ్లను ప్రారంభించాం' అని డిఆర్‌ఎం తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఆర్‌ఎం అనుప్ సత్పతి

అవగాహనా కార్యక్రమాలు

'ప్రయాణికుల్లోనూ, ప్రజల్లోనూ రైల్వే శాఖపై నమ్మకాన్ని మిగతా 2లో..

శ్రద్ధాంజలి



కీ॥శే॥ కంచరాన అప్పలమూర్తి గారు

జననం : 09-03-1941 మరణం : 26-03-2023

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, ప్రేమ, ఆప్యాయతలను మాకు పంచిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ...

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ : తేది 05-04-2023 బుధవారం

మాధవస్వామి కళ్యాణ మండపం, మాధవధార నందు జరుపబడును.

మొదటి పేజీ తరువాయి..

నేడు విశాఖకు చంద్రబాబు

టెలిగ్రామ్ బాట్ ద్వారా హాజరు నమోదుపై చింతకాయల విజయ్ శిక్షణ ఇస్తారు. 11.30 గంటల నుంచి 11.45 వరకూ ఆర్‌టిఎస్ కార్యక్రమంపై టీం సభ్యుల శిక్షణ ఉంటుంది. 11.45 నుంచి 12 గంటల వరకూ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎస్.రాజశేఖర్ అవగాహన కల్పిస్తారు. 12 నుంచి 12.10 గంటల వరకూ కుటుంబ సాధికార వారధి నియామక ప్రక్రియపై అవగాహనా కార్యక్రమం ఉంటుంది. 12.10 నుంచి 12.30 గంటల వరకూ వైసిపి మోసకారి సంక్షేమంపై నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి ప్రజెంటేషన్ ఉంటుంది. 12.30 నుంచి 12.40 వరకూ కార్యకర్తల సంక్షేమం, న్యూట్రిఫుల్ యాప్‌పై శిష్టా లోహిత అవగాహన కల్పిస్తారు. 12.40 నుంచి 12.50 వరకూ సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల నిర్వహణపై చింతకాయల విజయ్, మధ్యాహ్నం 12.50 నుంచి ఒంటి గంట వరకూ అక్రమ అరెస్టులు, కేసులు ఎదుర్కోవడంపై న్యాయ విభాగం నుంచి పిఎస్.నాయుడు ప్రజెంటేషన్ ఇస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకూ భోజన విరామం ఉంటుంది. అనంతరం 2 నుంచి 2.40 గంటల వరకూ చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' అంశంపై 2.40 గంటల నుంచి 3 గంటల వరకూ జోనల్ స్థాయిలో సమీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.40 గంటల వరకూ పార్లమెంటుల వారీ సమీక్షలు ఉంటాయి. సాయంత్రం 4.40 నుంచి 5 గంటల వరకూ చంద్రబాబు ముగింపు ప్రసంగం ఉంటుంది. ఉత్తరాంధ్ర సమావేశం నేపథ్యంలో ఇప్పటికే వి.కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

అప్పన్న చందనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

ఈ నేపథ్యంలో సామాన్య భక్తులు ఎటువంటి ఇబ్బందులకూ గురికాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అందరికీ సరిపడేలా ప్రసాదాలు తయారు చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాలు, లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ భక్తులకు 24 గంటలూ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హరి జవహర్ లాల్ మాట్లాడుతూ టిక్కెట్ల విక్రయం, దర్శన సౌకర్యం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు తెలిపారు. భక్తులు, అధికారులు కోవిడ్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ చందనోత్సవం జరిగే రోజున మాంసం దుకాణాలు, మద్యపాన దుకాణాలు మూసివేయాలన్నారు. భక్తులకు ఉచిత దర్శనంతో పాటు రూ.300, రూ.1000, రూ.1500 టిక్కెట్లను విక్రయించనున్నట్టు తెలిపారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా స్లాట్ సిస్టం ద్వారా దర్శనం కల్పించనున్నట్టు తెలిపారు. సమావేశంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, డిసిపి సుమిత్ సునీల్ గరుడ్, ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దేవాదాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, ఆర్‌టిసి, వైద్య ఆరోగ్య, ఫైర్, జివిఎంసి శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో వాల్తేరు రైల్వే డివిజన్

పెంపొందించేందుకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. వాక్‌థాన్ ప్రోగ్రాం కూడా చేపట్టాం. పోర్టు కళావాణి స్టేడియంలో రోజ్‌గార్ మేళా రిక్రూట్‌మెంట్ ప్రోగ్రాంలో 150 మందికి ఉద్యోగాలు కల్పించాం. కల్చరల్ ఫెస్ట్‌లు ఏర్పాటు చేశాం. మొట్టమొదటిసారిగా రైల్వే ఉద్యోగులకు స్టడీ టూర్‌లు నిర్వహించాం. రైల్వే ఉద్యోగుల కుటుంబ సంక్షేమానికి పలు చర్యలు చేపట్టాం' అని అన్నారు.

బహుమతులు, రివార్డులు

'వాల్తేరు డివిజన్ గడిచిన ఆర్థిక సంవత్సరంలో 14 మెరిట్ షీల్డ్‌లు గెలుచుకుంది. విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఎపిలో మొట్టమొదట ఈట్ రైట్ సర్టిఫికేషన్ పొందింది. నూతన కోచింగ్ కాంప్లెక్స్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌లో మూడు ఐఎస్ఒ సర్టిఫికెట్లు సాధించాం. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ అసోసియేషన్ ద్వారా విశాఖపట్నం రైల్వే స్టేషన్ గ్రీన్ రైల్వే స్టేషన్ సర్టిఫికేషన్ పొందింది' అని అన్నారు.

'కార్పొరేటర్ సురేష్ నుంచి ప్రాణ హాని'

కలెక్టరేట్ : జివిఎంసి 60వ వార్డు వైసిపి కార్పొరేటర్ పివి.సురేష్ నుంచి తనకు, తన కుటుంబ సభ్యులకూ ప్రాణహాని ఉందని మల్కాపురానికి చెందిన ములగాడ కనకరాజు ఆరోపించారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై ఇటీవల ఎంత దౌర్జన్యం ప్రదర్శించిందీ వివరించారు

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24.04.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2914.98 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

733వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే రిజర్వేషన్లను కోల్పోవలసి ఉంటుందని, అదే జరిగితే ఎస్సీ, ఎస్టీ, బీసీ తరగతుల వారికి ఉపాధి లేకుండా పోతుందని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు టి.నూకరాజు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు మంగళవారానికి 733వ రోజుకు చేరాయి. దీక్షలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, ఇ.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న జివిఎంసి కార్మికులు

వైభవంగా కరకచెట్టు పోలమాంబ ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 14 గ్రామాల ఆరాధ్య దైవంగా పేరొందిన పెదవాల్తేరులోని శ్రీశ్రీశ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సురేష్ బాబా, చైర్మన్ పి.శంకర్ రెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ధర్మకర్తలు మంగరాజు, నైటమ్మ , కృష్ణమోహన్, నాగమణి, భారతి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద పాల్గొన్నారు.

పిల్లలకు పాల సరఫరా ప్రారంభం

ఉత్సవాల్లో భాగంగా చంటి పిల్లల సౌకర్యార్థం ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద పిల్లలకు వేడి పాలు, బిస్కెట్లు పంపిణీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ప్రారంభించారు. తల్లి పాలు అందించే ప్రత్యేక గదులను, మెడికల్ క్యాంప్‌ను, ప్రత్యేక అంబులెన్స్‌ను పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పండగను బహిష్కరించిన మద్ది కుటుంబీకులు

తరతరాలుగా అమ్మవారి సేవలో ఉన్న మద్ది వారి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని మద్ది వారి కుటుంబ సభ్యుల సంఘం సలహాదారుడు మద్ది శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పెదవాల్తేరు బజార్ వద్దనున్న మద్దివారి పెద్దిల్లు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలమాంబ జాతర ఉత్సవాలకు ప్రతి ఏటా తమ మద్ది వారి కుటుంబాలకు 120 వరకు దర్శన పాసులు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం పాస్‌లు ఇవ్వలేదన్నారు. కొత్తగా వచ్చిన దేవస్థాన ధర్మకర్తల మండలి పాత సాంప్రదాయాలను, పద్ధతులను తుంగలోకి తొక్కడం గర్హనీయమన్నారు.

రేషన్ పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ఎంవిపి. కాలనీ : చౌక ధరల దుకాణాలు, ఇంటింటికీ రేషన్ పంపిణీ వాహనాలలో సరుకుల పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. మంగళవారం సాయంత్రం సివిల్ సప్లై, ఐసిడిఎస్ అధికారులతో కలిసి ఆయన నగరంలోని పలు రేషన్ డిపోలను, రేషన్ పంపిణీ వాహనాలను, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా శివాజీపాలెం ఏరియాలోగల డిపో నెంబర్ 567, 203ను తనిఖీ చేశారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

ఘనంగా జాన్ వెస్లీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మనం కోరుకునే ఆనందం, సౌకర్యాలు ఇతరులకూ ఉండాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం గోకుల్ థియేటర్ సమీపంలో జివిఎంసి నిర్వహిస్తున్న అనాథ, వికలాంగుల ఆశ్రమంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎపిఐఐసి స్టేట్ డైరెక్టర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు, వికలాంగులకు అల్పాహారం, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కనకల ఈశ్వర్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల భరత్ పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు ఆహారం అందిస్తున్న జాన్ వెస్లీ

మహారాజశ్రీ పిఠాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 33/2021
బిట్వీన్:
State Bank Of India, Pithapuram, Rep. by its Branch Manager. ...వాది
అండ్
1) కొంగు మేరి విక్టోరియ లక్ష్మి రత్నాబాయి (డైడ్)
2) పి.అగస్టయిన్, తండ్రి: లేటు ప్రభాకర్ అండ్ కొంగు మేరి విక్టోరియ లక్ష్మి రత్నాబాయి, వయస్సు 30 సం॥లు, F-301, కొవ్వూరు ఎన్‌క్లేవ్స్, కూర్మనపాలెం, విశాఖ జిల్లా, పిన్: 530046, సెల్: 83096 26467.
...ప్రతివాది
మీరు పై కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు /సమన్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది.11-04-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున పై గ్రంథము జరిగించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియపరచబడినది.
పిట్టల రాజేంద్రప్రసాదరావు
అడ్వకేట్, మంగయమ్మ రావుపేట, పిఠాపురం. సెల్: 94407 71414

దావా నోటీసు ప్రకటన
మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 224 / 2021
బిట్వీన్:
వేచలపు అప్పలనాయుడు ... వాది
అండ్:
సమర్ధి జయరాజ్ ... ప్రతివాది
టు:
ప్రతివాది: సమర్ధి జయరాజ్
తండ్రి దొబ్బా, టీచర్, వయా బి.వి.కె.కాలేజ్ ప్రసునాంబ అపార్టుమెంట్, కో-ఆపరేటివ్ లే-అవుట్, FF-2 విశాలాక్షినగర్, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.
పై నెంబరు వాది పేరు నీవు తే:9-6-2019 దిని వ్రాయించి యిచ్చిన ప్రాంసరీ నోటు తాలూకా అసలు వృద్దులు రూ. 6,18,666/- లున్నూ దావా ఖర్చులు దర్మిలా వడ్డీ రాబట్టే నిమిత్తం వాది పై నెంబరును నీపై దావా దాఖలు చేసియున్నాడు. అందు విషయమై నీకు ఎట్టి ఆక్షేపణలుయున్నను **తే:2-5-2023దిని పగలు 10-30 గం॥లుకు** పైకోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో మీపరోక్షమందు Exparte జారీకాబడునని యిందుమూలంగా నీకు తెలియజేయడమైనది.
ఉగ్గిన వెంకట్రావు
వాది తరపు అడ్వకేటు
చోడవరం
చోడవరం
తే:4-4-2023

మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No. 2 / 2023
కర్రి లచ్చింనాయుడు వగైరాలు
... పిటిషనర్లు
మరియు:
నిల్ ... రెస్పాండెంట్లు
ప్రకటన
యిందుమూలంగా యావన్మందికి తెలియచేయడమేమనగా పై నెంబరులో పిటిషనర్లుకు తండ్రిగారైన కర్రి రాజబాబు చనిపోయిన దర్మిలా అతనికి ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకం క్రింద రావల్సిన ఇన్సూరెన్స్ ఆమోంట్ పిటిషనర్లు వసూలు పొందే నిమిత్తం పిటిషనర్ల పేరున సక్సేషన్ సర్టిఫికేట్ ఇప్పించకోరి పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ పై కోర్టులో తే: 20-4-2023దిన వాయిదా అయివున్నది. కావున పై విషయంపై ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల పై కోర్టులో పై తేదీ ఉదయం 10-30 గంటకు హాజరై తెలియపర్చుకోవల్సిందిగా యిందుమూలంగా తెలియచేయడమైనది.
శ్రీనాథు ప్రసాదరావు
శ్రీనాథు ప్రమోద్‌కుమార్
న్యాయవాదులు, వి.మాడుగుల
సెల్: 63042 99115
మాడుగుల
తే:4-4-2023

NOTICE UNDER ORDER 21 RULE 34 C.P.C
IN THE HONOURABLE COURT OF THE 2ND ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 120/2022 in O.S. 1565 / 2008
Between:
P.Rambabu ... Decree Holder
And:
Govada Edwin Paul
... Judgment-Debtor
To
Govada Edwin Paul,
S/o.Late Swamynadham,
D.No.39-33-133/2, LIG-23
Phase-II, Vuda Layout,
Madhavadhara, Visakhapatnam.
NOTICE
Take notice that the decree-holder in the above suit presented on application to this court that the court may execute on your behalf a deed of Sale whereof a draft is hereunto annexed, of the immovable property specified hereunder, and that the **17-04-2023 at 10-30 A.M.** is appointed for the hearing of the said application, and that you at liberty to appear on the said day and to state in writing objections to the said draft, Draft will be served on you at the time of your appearance.
DESCRIPTION OF PROPERTY
Schedule "A"
An undivided and unspecified extent of 28 Sq.yards or 23.41 Sq.mts out of total site measuirng 380.3 Sq.yards, covered by ward no.41 Grama Kantham S.No.31/3 of Madhavadhar Village, within limits of Visakhapatnam Municipal Corporation, Dwarakanagar Sub-Registration office and bounded by:
East : 9 feet Road 80.6"or 24.53 mts.
South:24 feet Road 42.6" or 12.95 mts
West : House belongs to G.V.Ramana 80.6" or 24.53 mts.
North : House belongs to N.Satyanarayan 42.6" or 12.95 mts.
Schedule "B" (Flat)
Flat marked as No.F-1 in the First Floor with an built-up area 885 Sft. (including common areas such as, passages, balconies and staircases etc.,) with car parking measuring 60 Sft in Cellar Floor of the proposed apartment known as "AYYAPPA RESIDENCY" and the Flat is bounded by:
East : Open Space
South : Common Corridor
West : Flat No. F-4
North : Open Space
N.SANNI BABU
Advocate
Visakhapatnam
Cell : 94403 72135
Visakhapatnam
Dt. 3-4-2023

ప్రధాన కాలువ మళ్లింపుతో మురుగు

దుర్గంధంగా రాసపోలమ్మ గుడి పరిసరాలు
రోగాల బారిన స్థానికులు

రాసపోలమ్మ గుడి పరిసరాల్లో చేరిన మురుగు నీటిని చూపిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధిలోని మెయిన్ రోడ్ ప్రధాన కాలువను మళ్లించడంతో రాసపోలమ్మ గుడి ప్రాంతంలో మురుగు నీరు నిల్వ చేరుతోంది. దీంతో స్థానికులు తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. దోమలు కూడా వృద్ధి చెందుతున్నాయి. ఈ సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల జీవీఎంసీ అధికారి ఈ ప్రాంతాన్ని పరిశీలించి దారి మళ్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. స్థానికులతోపాటు గుడికి వచ్చే భక్తులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దోమలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

జ్వరాల బారిన పడుతున్నాం

డ్రెయినేజీ మళ్లింపుతో ఉదయం పూట కుళాయి వచ్చే సమయంలో గుడి ప్రాంతం చెరువును తలపిస్తోంది. మురుగునీటితో నిండి ఉంటుంది. సాయంత్రం అయ్యేసరికి దోమలు ప్రబలుతున్నాయి. ఇటీవల ఈ ప్రాంతంలో ప్రతి ఇంటిలోనూ జ్వరాలతో బాధపడినవారు ఉన్నారు. అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి.

డి.ఎర్రజీరావు, స్థానికుడు

మాస్టర్ ప్లాన్ రోడ్లపై నివేదిక
- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటోజోన్ పరిధిలో మాస్టర్ రోడ్లపై అధికారుల్లో కదలిక వచ్చింది. 'మాస్టర్ ప్లాన్ రోడ్లకు మోక్ష మెప్పుడో?' శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీనిపై జివిఎంసి ఉన్నతాధికారులకు నివేదించినట్లు కార్యనిర్వాహక ఇంజినీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జివిఎంసి కమిషనర్, సిఇ, ఎస్ఇ (వర్క్స్-1), జెడ్సీ, పిఆర్ఒకు నివేదికను పంపించినట్లు వివరించారు.

చీరలు పంపిణీచేస్తున్న సత్యనారాయణ, విజయ్‌కుమార్

చీరల పంపిణీ

ప్రజాశక్తి -మధురవాడ : యాంటీ కోస్ర్యాడ్ ఫౌండేషన్ హ్యాండ్స్ టు హెల్ప్, నగరాలు వెల్ఫేర్ సొసైటీ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యాన పేద మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. జివిఎంసి 7వ వార్డు పరిధి మధురవాడ కృష్ణానగర్ కాలనీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వైసిపి నాయకులు పిళ్ళా సత్యనారాయణ, పాత్రికేయులు పిళ్ళా విజయ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు చీరలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాంటీ కోస్ర్యాడ్ ఫౌండేషన్, హ్యాండ్స్ టు హెల్ప్ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఎటువంటి రాజకీయ, ఇతర లాభాపేక్ష లేకుండా అనేక సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. లాక్‌డౌన్ కాలంలో ఈ స్వచ్ఛంద సంస్థలు చేసిన సేవలు అభివర్ణించలేనివని పేర్కొన్నారు. పిళ్ళా చిన్నివెంకట్ మాట్లాడుతూ, తమ వ్యవస్థాపక అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, నాగోతి సంతోష్ కుమార్ సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరగంజి విజయ్‌కుమార్, పోతిన అనురాధ, పిళ్ళా సూరిబాబు, బైపిల్లి ప్రసాద్, బైపిల్లి వరప్రసాద్, పాడి లక్ష్మణరావు, నూకరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల

కుల, మత రహిత సమాజ స్థాపనకు జగ్జీవన్‌రామ్ కృషి

ప్రజాశక్తి -భీమునిపట్నం : కుల, మత రహిత సమాజ స్థాపనకు బాబూ జగ్జీవన్‌రామ్ విశేష కృషి చేసారని స్థానిక ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల తెలిపారు. కళాశాలలో మంగళవారం జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహనీయుల చరిత్రలు తెలుసుకోవడం ద్వారా విద్య పట్ల ఆసక్తి, దేశభక్తి, సమాజ సేవ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం.రమణ, డాక్టర్ ఎ.ప్రసాద్, వై.శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు

ప్రజాశక్తి- కె.కోటపాడు : జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం 4వ దశలో భాగంగా ఎదకు వచ్చిన పశువులకు ఉచితంగా ఇంజక్షన్లు ఇస్తున్నామని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి బైరాగి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులకు నాలుగు నెలల పాటు ఉచితంగా అందిస్తున్న ఇంజక్షన్లు ప్రతి రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న పశువులకు మాత్రమే ఉచితంగా గర్భాదారణ ఇంజక్షన్లు వేయబడతాయని, రిజిస్ట్రేషన్లు చేయించుకోలేని పశువులకు డబ్బులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.

ఘనంగా పోలమాంబ జాతర

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 9వ వార్డు పరిధి పెదగదిలి సంజయ్‌గాంధీ కాలనీ పోలమాంబ జాతర మంగళవారం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే హనుమంతువాక, పెదగదిలి, కొండవాలు ప్రాంతాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త కంచుమర్తి నాగరాజు ఆధ్వర్యాన ఉత్సవాలను నిర్వహించారు. విఎంఆర్‌డిఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, వైసిపి నాయకులు అక్కరమాని వెంకటరావు, వార్డు కార్పొరేటర్లు కోరుకొండ స్వాతి దాస్, అక్కరమాని రోహిణి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెదగదిలి గ్రామ దేవత పోలమాంబ మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ బుడుమూరు గోవిందు ఆధ్వర్యాన నిర్వహించారు. మేయర్ గొలగాని హరివెంకట కుమారి, వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులతో దివీస్ ప్రతినిధులు

విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలంలోని చిప్పాడ, అన్నవరం, పెద నాగమయ్యపాలెం, మూలకుద్దు, టి.నగర పాలెం పంచాయతీలకు చెందిన విద్యార్థులకు చిప్పాడ, దివీస్ ఆధ్వర్యాన మెరిట్ స్కాలర్ షిప్‌ను సంస్థ జనరల్ మేనేజర్లు వైఎస్.కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్.రావు మంగళవారం సంస్థ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎజిఎం ఎస్.బాలాజీ, సిఎస్ఆర్ అధికారులు ఇఎస్.నాగరాజు, నరసింహ పాల్గొన్నారు.

యాదవ హక్కుల పోరాట సమితి కార్యదర్శిగా శివ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని పరవాడ పాలెం గ్రామానికి చెందిన కర్రి శివ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ యాదవ్ హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. తనను కార్యదర్శిగా నియమించినందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇసరపు శేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు భూలోకనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపికి పూర్వవైభవం : గంటా

ప్రజాశక్తి- పిఎం.పాలెం : 1983లో ఎన్‌టి.రామారావు పార్టీ పెట్టినప్పుడు ఎలాంటి స్పందన లభించిందో నేడు తెలుగుదేశం పార్టీకి అదే స్పందన ప్రజల్లో కనిపిస్తోందని ఉత్తర నియోజక వర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. పిఎం.పాలెంలోని వి కన్వెన్షన్ సెంటర్‌లో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు బుధవారం నిర్వహించనున్న ఉత్తరాంధ్రలోని 35 నియోజకవర్గల జోన్ 1 ప్రతినిధుల సభ ఏర్పాట్లను మంగళవారం ఉత్తరాంధ్ర టిడిపి ఇన్‌ఛార్జి బుద్ధా వెంకన్న, నిమ్మకాయల చినరాజప్ప, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాస్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, టిడిపి కార్యకర్తలు, నాయకులు నూతనోత్తేజంతో చంద్రబాబుకు ఘన స్వాగతం పలకనున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఖరిలో మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. వైసిపి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనం అన్నారు. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలను మారుస్తానంటూ చాలా సార్లు ప్రకటించిన ముఖ్యమంత్రి నేడు ఏ ఒక్క ఎమ్మెల్యేనూ వదులోకోబోనని చెబుతున్నారని ఎద్దేవాచేశారు. ఉత్తరాంధ్ర టిడిపి ఇన్‌ఛార్జి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో ఈ సారి 35 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటామని తెలిపారు. బుధవారం నిర్వహించే సభ నుండే విజయ శంఖారావం పూరిస్తున్నామని చెప్పారు. టిడిపి విజయం ఉత్తరాంధ్ర నుంచే మొదలవుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చెయ్యటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు బండారు సత్యనారాయణమూర్తి, నిమ్మకాయల చినరాజప్ప, నాయకులు పల్లా శ్రీనివాస్‌యాదవ్, పీలా శ్రీనివాసరావు, మొల్లి లక్ష్మణరావు, వంద్రసి అప్పలరాజు, దాసరి శ్రీనివాస్, గరే గురునాథ్, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

ఆశా కార్యకర్తలకు శిక్షణ

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి శైలజ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు కిల్కారి యాప్‌పై వైద్యాధికారి కె.శైలజ ఆధ్వర్యాన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భిణుల పేర్లను రిజిస్ట్రేషన్ చేసి ప్రసవించే వరకు చేయాల్సిన తనిఖీలపై వివరించారు. బిడ్డ ఆరోగ్యంగా పెరుగుదలకు గర్భిణి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ప్రసవించిన తర్వాత తల్లులు బిడ్డ పట్ల తీసుకోవలసిన జాగ్రతలను తెలిపారు. ప్రసవించిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు తాగించడం ద్వారా వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్.కృష్ణవేణి, హెల్త్ సూపర్‌వైజర్లు ఐ.గోవిందరావు, కల్యాణమ్మ, స్వరాజ్యం, గంగాభవాని, ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా పండిత సదస్సు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న కల్యాణోత్సవం అనంతరం మూడవ రోజున కొండపై స్వామివారి కల్యాణ మండపంలో పండిత సదస్సును మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానాచార్యులు గోపాల్ మాట్లాడుతూ, మనం చదివే చదువు, పాండిత్యం భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

ప్రజాశక్తి-పెందుర్తి: రాజకీయాలు, కులమతాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ చెప్పారు. వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కులను డ్వాక్రా సభ్యులకు మంగళవారం పెందుర్తిలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల హామీలను 90శాతం నెరవేర్చినట్లు తెలిపారు. 2014లో చంద్రబాబు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. పెందుర్తి నియోజకవర్గానికి ఈ ఏడాది వైఎస్ఆర్ ఆసరా కింద రూ.53 కోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, జెడ్‌పిటిసి సభ్యులు దేవి కనకరాజు, ఎంపీపీ నాగమణి, వైసిపి నాయకులు కోడిగుడ్ల దేవిసొంబ, బయలపూడి భగవాన్, జైరాం, నక్క కనకరాజు, మహిళలు పాల్గొన్నారు.

కంటి అద్దాలను పంపిణీచేస్తున్న ప్రతినిధులు

మహిళా పోలీసులకు కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : నగరంలో మహిళా పోలీసు సిబ్బందికి 91 కంటి అద్దాలను డాక్టర్ విశ్వామిత్ర, డిసిపి-1 సునీల్ సుమిత్ గరుడ్ మంగళవారం పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన విశాఖపట్నం ప్రభుత్వ రీజినల్ నేత్ర ఆసుపత్రి ఆధ్వర్యాన నగర పోలీసు మహిళా సిబ్బంది 150 మందికి ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. రిఫ్రాక్టివ్ లోపాలతో బాధపడుతున్న 91 మంది మహిళా పోలీసు సిబ్బందిని గుర్తించి, వారికి ముఖ్యమంత్రి కంటి కేంద్రం, విశాఖపట్నం జిల్లా నేత వైద్యశాల సహాయంతో ఉచితంగా 91 కళ్లద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారులు ఎం.ఉమాశ్రీనివాస్, ఆర్.సురేష్, పోలీస్ పిఆర్ఓ (ఎస్ఐ) ఎస్.కృష్ణవర్మ పాల్గొన్నారు.

టెక్‌క్షేత్రలో పాల్గొన్న విద్యార్థులు

విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్‌క్షేత్ర

ప్రజాశక్తి-వేపగుంట : నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం టెక్‌క్షేత్ర-2023 నిర్వహించారు. రెండు రోజుల ఈ టెక్‌క్షేత్ర ఫెస్ట్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీధరపట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఈవెంట్స్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్, క్రీడల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థులంతా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు బోను వెంకటరావు, ఎం.ఉష, బి.పావని, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్య రద్దీ

అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలే
ఇదీ బిఆర్‌టిఎస్ రోడ్డులో ప్రయాణికుల దుస్థితి

నిత్యమూ రద్దీగా ఉంటున్న జంక్షన్లు

ప్రజాశక్తి-కంచరపాలెం : బిఆర్‌టిఎస్ రహదారిలో ఐటిఐ, ఊర్వశి, కంచరపాలెం మెట్టు కూడళ్లు నిత్యం ప్రజా సంచారం, వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటాయి. బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణ అనంతరం ఇక్కడ కూడళ్లు విశాలంగా మారడం, కూడళ్లలో బిఆర్‌టిఎస్ కారిడార్లు, స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో వాహనాల వేగానికి అంతులేకుండా పోతోంది. వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతూ పాదచారులపైకి దూసుకొస్తున్నారు. ప్రధానంగా ఐటిఐ కూడలి, సమీపంలో ఓల్డ్ ఐటిఐ, బాలికల ఐటిఐ, కప్పరాడ ప్రాథమిక పాఠశాల, ఉపాధి కార్యాలయం, పాలిటెక్నిక్ కాలేజీలకు చెందిన విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఊర్వశి జంక్షన్ సమీపంలో గల రైతు బజారుకు వచ్చే ప్రజలు రోడ్డును క్రాస్ చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో మితిమీరిన వేగంతో వాహనాలు రావడం వల్ల ఆయా కూడళ్ల వద్ద రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతున్నారు. అతివేగంగా వచ్చే వాహనాలతో వాటిని తప్పించుకునే క్రమంలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉంటున్నాయి. స్థానికులు కూడా రోడ్డు దాటాలంటే హడలిపోతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ కూడళ్లు, పాదచారులు అధికంగా సంచరించే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ధర్నా జయప్రదానికి సిఐటియు పాదయాత్ర

పాదయాత్రలో పాల్గొన్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద బుధవారం చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మల్కాపురంజోన్ కమిటీ ఆధ్వర్యాన 59వ వార్డు పరిధి నెహ్రూనగర్ నుంచి హనుమాన్‌నగర్, ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీ, 60వ వార్డు ఎంఐజి కాలనీ, శ్రీహరిపురంలో జివిఎంసి కాంట్రాక్టు కార్మికులు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు చేపట్టే ధర్నాను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రైతులకు గిట్టుబాటు ధర, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రయివేటీకరణ ఆపాలని, అధికధరలు తగ్గించాలనే డిమాండ్లతో ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో కె.రమణ, బి.గొల్లబాబు, రాము, వెంకటేష్, జె.సురేష్, అప్పన్న సూరిబాబు, డి.పాప, శ్యామల, లలిత, రమణమ్మ, దుర్గ పాల్గొన్నారు.

వేతన ఒప్పందం అమలు చేయాలి

ఎస్ఎంఎస్ వద్ద స్టీల్ కార్మికుల ధర్నా

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న వైటి.దాస్

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు నూతన వేతన ఒప్పందం అమలు చేయాలని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టీల్ సిఐటియు ఆధ్వర్యాన ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్ విభాగాధిపతి కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం విభాగాధిపతి పి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నానుద్దేశించి వైటి దాస్ మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకులను కల్పించే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముడి సరుకు కోసం యాజమాన్యం అనాలోచితంగా ఇఐవ ప్రవేశపెట్టి తద్వారా ప్రైవేటీకరణకు శ్రీకారం చుడుతోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా తిరగబడాలని పిలుపునిచ్చారు. మిత్రపక్షాల నాయకులు డివి.రమణారెడ్డి, కర్ర ప్రకాష్ మాట్లాడుతూ, నూతన వేతనాలు అమలు కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రజల సంపద అని, దీనిని ఏ ఒక్కరికో కట్టబెడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, మరిడయ్య, కృష్ణమూర్తి, తౌడన్న, పూర్ణచంద్రరావు, ముత్యాలనాయుడు, ఎంవి.రమణ, చిన అప్పారావు తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

గీతంలో మహిళా టెక్ మేకర్స్ సమావేశం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా వివిధ రంగాలకు చెందిన మహిళా టెక్ మేకర్స్ మంగళవారం సమావేశం అయ్యారు. విశాఖతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 350 మంది మహిళా ప్రతినిధులు హాజరయ్యారు. మహిళా టెక్ మేకర్స్ విశాఖ ప్రతినిధి వి.ఉషారమణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ప్రొఫెసర్ ప్రభావతి, స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి డైరక్టర్ డాక్టర్ మాధురికాశీ, ప్రముఖ కేన్సర్ పరిశోధకుడు డాక్టర్ మళ్ల రామారావు, బ్రెయిన్ మేజ్ సంస్థ వ్యవస్థాపకుడు వి.ప్రద్యుమ్న తదితరులు పాల్గొని మహిళలకు సంబంధించిన శారీరక, మానసిక ఆరోగ్యం, రొమ్ముకేన్సర్, వివిధ రకాల ఒత్తిడులను, ఎదుర్కొనే విధానాలు తదితర అంశాలపై చర్చించారు.

6న జాబ్ మేళా

ప్రజాశక్తి -కంచరపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యాన ఇండస్ట్రియల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇండస్ ఇన్ఫోటెక్ కంపెనీ పలు ఉద్యోగాలకు ఈ నెల 6వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ (టెక్నికల్) సుధా, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి చైతన్య తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన యువతీయువకులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.15 వేలు నుంచి వారి అనుభవం ఆధారంగా రూ.50 వేలు వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. యూస్ ఐటీ బెంచ్ సేలర్, యూస్ ఐటీ రిక్రూటర్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి 20 ఖాళీలను భర్తీ చేయనున్నారని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి గురువారం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహకుడు రమేష్, 9292553352 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి కార్యాలయానికి వచ్చి సమస్యలతో కూడిన వినతులను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించి అధికారులతో మాట్లాడి కొన్నింటి వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటిని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుసెర వర్క్‌షాపులో మాట్లాడుతున్న ప్రతినిధి

గీతం అధ్యాపకులకు కురుసెర వర్క్‌షాప్

ప్రజాశక్తి-మధురవాడ : ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నిపుణులు వివిధ కోర్సులపై రూపొందించిన ఆన్‌లైన్ శిక్షణ మాధ్యమం కురుసెరలో నేర్చుకున్న అంశాలను గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కోర్సులలో ఏవిధంగా అనుసంధానం చేయవచ్చు అనే అంశంపై విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గీతం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ తెలిపారు. ఇప్పటికే గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో దీనిపై వర్క్‌షాప్‌లను నిర్వహించామని పేర్కొన్నారు. కురుసెరతో గీతంకు గల అవగాహన ఒప్పందం ద్వారా అధ్యాపకులకు, విద్యార్థులకు దాదాపు 3 వేల ఆన్‌లైన్ కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కోర్సుల ద్వారా వృత్తి నైపుణ్యాలను ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చో విద్యార్థులకు తెలియజేస్తామని వివరించారు. దీనిపై మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో గీతం అకడమిక్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, డాక్టర్ మంజులరావు, డాక్టర్ సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

భవన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సదరు కాంట్రాక్టును ఆదేశించారు. మండలంలోని ఎ.కోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో నాడు నేడులో భాగంగా రూ.72 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడుతో స్కూల్ భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అనంతరం కింతాడ శివారు గొల్లలపాలెం గ్రామంలో జరుగు పైడితల్లమ్మ పండగ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల నాయుడును ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశాఖను దోచుకుంటున్న వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి దోచుకున్నారని, ప్రజారోగ్యాన్ని కాపాడే కేజీహెచ్‌ను కూడా వదల్లేదని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయాన్ని తెచ్చిపెట్టే రూ.32 వేల కోట్ల విలువ చేసే గంగవరం పోర్టును కేవలం రూ.642 కోట్లకు ఆదాని గ్రూప్‌నకు కట్ట పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఇది జగన్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగిందని, దీనిపై ఆయన సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రానికి వెన్నుముక లాంటి స్టీల్ ప్లాంట్‌ను అమ్మేస్తామని కేంద్రం పదేపదే ప్రకటనలు చేస్తున్నా వైసిపి ఎంపీలు పార్లమెంటులో గొంతు విప్పకపోవడం దారుణమన్నారు. బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టు, సుజల స్రవంతి ప్రాజెక్టులకు కోతలు పెట్టిందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కొట్టి రామకృష్ణ సురే సతీష్ పాల్గొన్నారు.

అభయ హస్తం పించన్ల పంపిణీ

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : మండలంలోని మూలపేట గ్రామంలో మంగళవారం వైయస్సార్ అభయ హస్తం పించన్ల పంపిణీ జరిగింది. నూతనంగా మంజూరైన 20 మంది లబ్దిదారులకు వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ పోలిమేర గణేష్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్య నాయుడు, వైసిపి నాయకులు జోష్న ఆదికుమార్, ఆడారి సత్యనారాయణ, ఉదయ కిరణ్, మొల్లేటి గోవిందరావు, కాంగ్రేగుల వరలక్ష్మి, పాల్గొన్నారు.

నువ్వు పంటపై 'పొలంబడి'

ప్రజాశక్తి -యలమంచిలి : మండలంలోని తురంగలపాలెంలో ఇటీవల అధిక వర్షాలకు దెబ్బతిన్న నువ్వుపంటపై వ్యవసాయశాఖ మంగళవారం 'పొలంబడి' కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అసిస్టెంట్ డెరెక్టర్ రవిప్రకాష్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా రైతులకు మెళకువలు తెలియజేశారు. పంట సాగులో ఆశించే పురుగులు, తెగుళ్ల గుర్తించే విధంగా మిత్ర పురుగులను సంరక్షించి, శత్రు పురుగుల్ని నివారించే విధానాలు వివరించారు. కార్యక్రమంలో ఏఓ ఉమాదేవి, వివిఎ స్వాతి, దివ్య, రీనా, అనురాధ, లలిత, అరుణ, రైతులు ఈశ్వరరావు, నాగేశ్వరరావు, రమణలతో పాటు ఎఇఒ దేవుడు పాల్గొన్నారు.

నువ్వు పంట దిగుబడిపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

చలో ఢిల్లీకి తరలివెళ్లిన నాయకులు

అనకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద కార్మిక, కర్షక సంఘాల నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 5న సిఐటియు, కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సోమవారం రాత్రి అధిక సంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎ.బాలకృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్ రావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఎండిఎం ప్రాజెక్ట్ అధ్యక్షులు జి వరలక్ష్మి మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఢిల్లీలో లక్షలాదిమంది రైతులు కార్మికులతో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. దేశ సంపదను మోడీ అంబానీ అదాని వంటి కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టె రైతు అప్పుల ఊబిలో కూరుకుపోయి 20 నిమిషాలకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీదేవి, జె.ధనలక్ష్మి, జి డేవిడ్ నాయుడు, కె సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం నుంచి సోమవారం రాత్రి ప్రజా సంఘాల ప్రతినిధులు బయలుదేరి వెళ్లారు. అచ్యుతాపురం నుంచి వెళ్లిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కార్యదర్శి కె సోము నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధి ఎస్ రాముునాయుడు , ఏపీ రైతు సంఘం ప్రతినిధి ఎల్లపు ఆదిబాబు ఉన్నారు.

స్టీల్ సిఐటియు నాయకులు

ఉక్కునగరం : చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా స్టీల్ సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు ఢిల్లీ తరలివెళ్లారు. దువ్వాడ రైల్వే స్టేషన్లో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన చేస్తోందని, దీనికి వ్యతిరేకంగానే కర్షక, కార్మిక ఐక్యతతో బుధవారం న్యూఢిల్లీలో ర్యాలీ చేసి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని నిర్ణయించినట్లు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారంపై బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలను ఐక్యం చేసే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ ర్యాలీలో ప్రధానంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని రాజధానిలో వినిపించనున్నట్లు స్పష్టం చేశారు. స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, టివికె.రాజు తదితరులు ఢిల్లీ వెళ్తున్న వారికి నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. వీరికి వీడ్కోలు పలికిన వారిలో నగర సిఐటియు అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, స్టీల్ సిఐటియు నాయకులు యు.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధ్యక్షకార్యదర్శులు, కార్మికులు ఉన్నారు.

దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ఉక్కు సిఐటియు నాయకులు

అచ్యుతాపురం మండలం నుండి బయలుదేరిన నాయకులు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జ్యోత్స్నకు వెండి పతకం

పతకాలు చూపుతున్న జ్యోత్స్న

ప్రజాశక్తి -అనకాపల్లి : ఇటీవల నిర్వహించిన ఫెడరేషన్ కప్పు పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గవరపాలానికి చెందిన ఆడారి జోత్స్న వెండి పతకం సాధించారు. అనకాపల్లి వేల్పుల వీధి రాండేవ్ జిమ్ విద్యార్థి అయిన జ్యోత్స్న మే నెలలో జరిగే ఏషియన్ గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. పోటీలో పాల్గొనేందుకు ఆర్థిక సహకారాన్ని సోదర సంక్షేమ సంఘం సభ్యులు కొణతాల సత్యనారాయణ, ఎల్లపు నూకరాజు, కొణతాల రామకృష్ణ అందిస్తున్నందుకు వారికి జ్యోత్స్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఏషియన్ పోటీల్లో పాల్గొని తప్పక విజయం సాధించి ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

'అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?'

ప్రజాశక్తి -అనకాపల్లి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి నాయకులు పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని, ధైర్యం ఉంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ సవాల్ విసిరారు. గవరపాలెం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదన్నారు. 1800 మంది ఇల్లు కోల్పోయి రోడ్డున పడితే వైసిపి నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కమీషన్లకు కక్కుర్తి పడే మంత్రి అమర్నాథ్ మెడికల్ కాలేజీని తరలించారని ఆరోపించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు పోల్ మేనేజ్మెంట్‌పై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, బొద్దపు ప్రసాద్, పోలవరపు త్రినాథ్, సబ్బవరపు గణేష్, పచ్చి కూర రాము, సిరసపల్లి సన్యాసిరావు, ధనాల విష్ణు చౌదరి, కర్రీ బాబి, సిదిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లెక్కప్రకారం చేస్తే రూ.272 కూలి వస్తుంది

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

ప్రజాశక్తి-చోడవరం

అధికారులు సూచించిన లెక్కల ప్రకారం ఉపాధి హామీ పనులు చేసినట్లయితే రోజుకు రూ.272 చొప్పున కూలి వస్తుందని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి అన్నారు. మంగళవారం మండలంలోని గంధవరం, అంబేరిపురం, గోవాడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, సమగ్ర భూ సర్వే పనులను పరిశీలించారు. గంధవరంలో పనులు చేస్తున్న కూలీలు తమకు కూలి గిట్టుబాటు కావడం లేదని కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఇటీవల ప్రభుత్వం ఉపాధి హామీ పనుల కూలి రేట్లు పెంచిందని, అధికారులు సూచించినట్లు చేస్తే కూలి గిట్టుబాటు అవుతుందని చెప్పారు. అంబేరిపురంలో రైతులతో కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ అధికారులు చేపడుతున్న భూ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి తిరుమల బాబు, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ చైతన్య, సర్పంచ్ పల్ల నర్సింగరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సర్వే రాళ్లు కచ్చితత్వంతో ఏర్పాటు

సర్వే రాళ్ల వేయడాన్ని పరిశీలిస్తున్న జెసి కల్పనాకుమారి

ప్రజాశక్తి-కశింకోట

రీ సర్వే జరిపిన భూములలో సర్వే రాళ్లను పూర్తి కచ్చితత్వంతో ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె మండలంలోని తాళ్లపాలెం శివారు గైతులపాలెం, కసింకోట గ్రామాలలో జరుగుతున్న స్టోన్ ప్లాంటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కొలతలకు అనుగుణంగా ఏ మాత్రం తేడా లేకుండా కచ్చితంగా గుర్తించి రాళ్ల వేయాలని ఆదేశించారు. అక్కడి రైతులతో జెసి మాట్లాడారు. భూమిలో సర్వే రాళ్లు వేయడం సక్రమంగా జరుగుతుందా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. తాళ్లపాలెం, కసింకోట సచివాలయాల్లో రాళ్లను కూడా ఆమె పరిశీలించారు. ఈ పర్యటనలో ఇన్‌ఛార్జి తహశీల్దారు సురేష్ నాయుడు, మండల సర్వేయర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో అనకాపల్లి ప్రెస్ క్లబ్, ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముందుగా అనకాపల్లి జిల్లాగా ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా కలెక్టర్‌ను అభినందించారు. అక్రిడిటేషన్లు వెంటనే రెన్యువల్ చేయాలని, కమిటీలో తమ యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రతి మండలంలో వంద పత్రికలు అక్రిడిటేషన్ నిబంధన తొలగించాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీము పునరుద్ధరించాలని కోరారు. దీనిపై కలెక్టర్ రవి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మద్దాల రాంబాబు, పెంటకోట జోగినాయుడు, శేఖర్, మల్ల భాస్కర్, కాంగ్రేగుల మోహన్, రమణాజీ పాల్గొన్నారు.

దివ్యతేజను సత్కరిస్తున్న ఎంపిడిఒ రవికుమార్, సిబ్బంది

దివ్యతేజకు సత్కారం

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : స్థానిక గృహ నిర్మాణశాఖ ఎఇగా విధులు నిర్వహించి దేవరాపల్లి మండలానికి బదిలీ అయిన దివ్య తేజను ఎంపీడీవో రవికుమార్ తన సిబ్బందితో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దివ్య తేజ తక్కువ సమయంలోనే హౌసింగ్ విభాగంలో మంచి ప్రగతిని చూపించి, అందరి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సన్నిహితంగా ఉంటూ, సౌమ్యుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పి.ఈశ్వరరావు, ఉమా మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

విఐ వినియోగదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి-యలమంచిలి : యలమంచిలి మెయిన్‌రోడ్డు యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న విఐ (ఒడా, ఐడియా) డిస్ట్రిబ్యూటర్ తన ఇష్టారాజ్యంగా ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసేస్తారో తెలియని పరిస్థితి ఉంది. దీంతో వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకొచ్చిన వినియోగదారులు ఫోన్ చేసి షాపు తెరిచే సమయం చెప్పాల్సిందిగా డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదిస్తే 10 గంటలకు వస్తానని చెప్పారు. దాదాపు 11 గంటలైనా రాకపోవడంతో విసిగిపోయిన వినియోగదారులు ప్రజాశక్తిని సంప్రదించారు. విలేకరి డిస్ట్రిబ్యూటర్‌ను వివరాలు అడగ్గా 'తనకెవరూ జీతాలివ్వడం లేదని, షాపును తనకిష్టమొచ్చినప్పుడు తెరుస్తానని దురుసుగా బదులిచ్చారు. అక్కడే వేచి ఉన్న వినియోగదారులు డిస్ట్రిబ్యూటర్ వచ్చిన తర్వాత షాపు తెరవక పోవడంపై నిలదీశారు. అప్పటికీ అదే రీతిలో జవాబు చెప్పడంతో విఐ యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. సిమ్‌ల కోసం, సిమ్‌ల యాక్టివేషన్ కోసం వచ్చిన వినియోగదారులు పడుతున్న ఇక్కట్లను ప్రజలకు తెలియజేయాలని వారు ప్రజాశక్తిని కోరారు.

డైట్‌లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి- అనకాపల్లి : బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల పాలిట ఆదర్శప్రాయులుగా నిలిచారని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెల్లా నరసింహం అన్నారు. కళాశాలలో మంగళవారం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను వివరించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైడితల్లమ్మ పండగకు రూ.15 వేలు విరాళం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలం కింతాడ పంచాయతీ పరిధి గొల్లలపాలెంలో పైడితల్లి అమ్మవారు పండగ సందర్భంగా టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు మంగళవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటాన్ని తిలకించారు. పండగ నిమిత్తం రూ.15వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు నరసింహానాయుడు, టిడిపి నాయకులు కన్నూరు సూర్యనారాయణ, బొట్టా కోనారి, బొట్టా వెంకట్రావు, గంట శ్రీను, పల్లా రాజుబాబు, జోగ దేముళ్ళు, బొట్టా సింహాద్రి, బొట్టా ముత్యాలు నాయుడు, బొట్టా అప్పలనాయుడు, పీతల అప్పారావు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు

కోతుల సమస్యపై నిలదీత

మండల పరిషత్తు సమావేశంలో పలు అంశాలపై చర్చ

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి సభ్యులు దొండ రాంబాబు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

పంట పొలాలలో, గ్రామాలలో స్వైర విహారం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులను పూర్తిస్థాయిలో పట్టకపోవడంపై మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. మంగళవారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎంపిపి దాకారపు నాగేశ్వరి దేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బంగారు మెట్టు పిఎసిఎస్ అధ్యక్షులు సాయం రమేష్ మాట్లాడుతూ బాధిత గ్రామపంచాయతీల నుండి రూ.8 లక్షలు చొప్పున, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.20 లక్షలతో కోతుల గుంపులను పట్టి తరలించడానికి నిర్ణయం చేసి, అరకొరగా కోతులను పట్టి చేతులు దులుపుకోవడంపై నిలదీశారు. పంచాయతీల నుండి రూ.8 లక్షలు వసూలు చేయాలని నిర్ణయించి, కొన్నింటిలో కేవలం రూ.3 లక్షలు మాత్రమే వసూలు చేశారని తెలిపారు. రూ.8 లక్షల వరకు కోతులు పట్టిన వారికి డబ్బులు చెల్లించకుండా నిబంధనల పేరుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెల్లిస్తామని చెప్పారని, కాని ప్రభుత్వం నుంచి ఆ నిధులు చెల్లించలేదని తెలిపారు. పూర్తి స్థాయిలో కోతులు గుంపులను పట్టకపోవడంతో అవి రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు.

20 రోజులకు పైగా నేతవానిపాలెంలో రోడ్డు విస్తరణలో పైపులు పగిలిపోవడంతో తాగునీటికి ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బుచ్చయ్యపేట పిఎసిఎస్ అధ్యక్షులు సుంకర శ్రీను సభ దృష్టికి తీసుకొచ్చారు. మల్లంలో సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ బర్ల శివ కోరారు. పెదపూడిలో ఉపాధి హామీ విఆర్‌పి లేకపోవడంతో ఆ గ్రామంలో ఉపాధి పనులు జరగటం లేదని సర్పంచ్ గోకివాడ వర కృష్ణ తెలిపారు. వడ్డాది గిరిజాంబ గిరిపై ఆక్రమణలు తొలగించాలని జెడ్పిటిసి దొండ రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం అధికారులు ఇవ్వటం లేదని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణ రాజు, తహశీల్దార్ ఎస్‌వి అంబేద్కర్, కొల్లిమల్ల అచ్చం నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి

ఎన్‌టిపిసి సింహాద్రి అధికారుల వెల్లడి

ప్రజాశక్తి- పరవాడ

ఎన్టిపిసి సింహాద్రి తన సిఎస్ఆర్ నిధులతో ఎన్టిపిసి పరిసర ప్రాంతాల్లో విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి వాటిపై దృష్టి సారించి కేంద్రీకృతమై ఉందని ఎన్‌టిపిసి అధికారులు మంగళవారం తెలిపారు. దీర్ఘకాలిక సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని యువతీ యువకులకు సమగ్ర, నాణ్యమైన విద్య, నైపుణ్యం పెంపుదల అవకాశాలను నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యం రంగాలలో లబ్ధిదారుల అవసరాలను తీర్చడానికి ఎన్టీపీసీ-సింహాద్రి నిరంతరం మౌలిక సదుపాయాలు, పాఠశాల మరుగుదొడ్లు, తరగతి గదులు, స్మార్ట్ తరగతులు, డ్రైవింగ్, కంప్యూటర్ ఆపరేషన్, ప్లాస్టిక్ టెక్నాలజీ, టైలరింగ్ మొదలైన అంశాలలో శిక్షణను అందించిందని తెలిపారు. శానిటరీ న్యాప్‌కిన్‌ల సరఫరా, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం వంటివి బాలికా విద్యను పెంపొందించే దిశగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. పరవాడ మండలంలో 14 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం,

నైపుణ్య శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

స్వచ్ఛ విద్యాలయ అభియాన్ కింద మొత్తం 699 మరుగుదొడ్లు నిర్మించామని, ఇస్లాంపేట, పరవాడ పాఠశాలల్లో 2 కాంపౌండ్ వాల్స్, 3 హాస్టల్స్, 1 డైనింగ్ రూమ్ నిర్మాణం చేశామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలలోని ఆడపిల్లలకు జీవన నాణ్యత, విద్య ప్రాముఖ్యత, ఆత్మరక్షణ మొదలైన వాటిపై ఇప్పటి వరకు 39 పాఠశాలల నుండి 240 మంది బాలికలకు సాధికారత కల్పించామని,20 మంది ప్రతిభావంతులైన బాలికలకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తున్నామని ఎన్టీపీసీ సింహాద్రి యాజమాన్యం వారు తెలిపారు.

కోమలపూడిలో భారీ చోరీ

13 తులాల బంగారం, 18 తులాల వెండి, రూ.20 వేల నగదు అపహరణ

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం కోమలపూడి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం భారీ చోరీ జరిగింది. బుచ్చయ్యపేట ఎస్ఐ కుమార్ స్వామి కథనం ప్రకారం... కోమలపూడి గ్రామానికి చెందిన పాము రాము ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఆయనకు అత్త వారి ఇంటి దగ్గర వ్యవసాయం ఉండడంతో రాము అతని భార్య మంగళవారం ఉదయం వ్యవసాయ పనులు నిమిత్తం గాడిరాయి వెళ్లారు. వారు ఇంటి దగ్గర లేని సమయం చూసి గుర్తు తెలియని వ్యక్తులు పక్క అరమరలో ఉన్న ఇంటి తాళం తీసి లోపలకు ప్రవేశించి బీరువాను తెరిచారు. అందులో ఉన్న మూడున్నర తులాల తాడు నక్లీస్, ముడుతులాలు చెవి రింగులు, తులం ఎత్తు గొలుసు, తులం చైను, రెండు తులాలు ఉంగరం, తులం బొట్టు మొత్తం 13 తులాల బంగారం, 18 తులాల వెండి పట్టీలు, రూ.20వేల నగదును అపహరించుకుపోయారు. రాము కుమారుడు స్కూల్ నుంచి మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చే చూసి సరికి ఇంటి తలుపులు తీసి బీరువాలో బట్టలు బయట ఉండటం గమనించాడు. వెంటనే తండ్రి రాముకి ఫోన్ చేయగా, రాము హుటాహుటిన వచ్చి ఇంట్లో దొంగలు పడ్డారని గుర్తించారు. స్థానిక ఎస్సై కుమారస్వామికి సమాచారం ఇచ్చారు. ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

బీరువా వద్ద చిందరవందరగా ఉన్న దృశ్యం

7 నుంచి 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 7 నుంచి 14వ తేదీ వరకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిపి గొర్లె సూరిబాబు తెలిపారు. మండలంలోని పిసినికాడ గ్రామ సచివాలయంలో మంగళవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసి వారి స్పందనను 8296082960 నెంబర్‌కు కాల్ చేసి మా నమ్మకం నువ్వే జగనన్న అని చెప్పాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ ఎల్లపు రమేష్, శంకరం సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, పెద్దాడ రామ శంకర్, కరణం సత్తిబాబు, దాడి రాము పాల్గొన్నారు.

పరవాడ : స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అధ్యక్షతన జగనన్న సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులతో మంగళవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహ సారథులు ప్రతిరోజు 5 నుండి 10 ఇళ్లను ఎంపిక చేసుకుని వెళ్లి వాళ్లతో మాట్లాడాలని, ఆ కుటుంబానికి మొత్తంగా ఎన్ని లక్షల రూపాయలు అందాయో లెక్కలతో సహా వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూసి అప్పలరాజు, పార్టీ నాయకులు కోన రామారావు, వెన్నెల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : స్థానిక గురప్ప కల్యాణ మండపంలో మా నమ్మకం నువ్వే జగన్' నియోజకవర్గ స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గెలిచే నియోజకవర్గాల్లో యలమంచిలి మొదటి స్థానంలో ఉందని అధిష్టానం సర్వేలో తేలిందని తెలిపారు. తన వెన్నంటి ఉన్న నియోజకవర్గ పార్టీ నాయకులే తన బలమని చెప్పారు. పార్టీ నాయకులు బొద్దపు ఎర్రయ్యదొర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు రొంగలి జగన్నాథం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, నియోజకవర్గ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : తెలుగు భాష గొప్పదనం తగ్గుతున్న నేపథ్యంలో భాష ఔన్నత్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్ల నాగభూషణం అన్నారు. జీవీఎంసీ నిదానం దొడ్డి ప్రాథమిక పాఠశాలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సుమతి శతక పద్యాలపై పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఆరుగురు విజేతలుగా నిలిచారు. వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విస్సకోట నీలేష్ గుప్తా, అల్లాడ శ్రీనివాసరావు, పట్నాల కృష్ణ మోహన్, పిరాట్ల నరసింహమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని గాయత్రి, కళ్యాణి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

జీవనజ్యోతి బీమా పథకంతో ఆసరా

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవనజ్యోతి బీమా పథకం ఖాతాదారుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తుమ్మపాల బ్రాంచ్ మేనేజర్ కుప్పిలి వెంకట శ్రీనివాసరావు అన్నారు. మొండిపాలెం గ్రామానికి చెందిన మజ్జి సత్య అప్పారావు, అచ్యుయ్యపేట గ్రామస్తులు బాలిబోయిన గోవింద మృతి చెందిన నేపథ్యంలో వారి నామినీ లైన లక్ష్మి, పార్వతికు గ్రామస్తుల సమక్షంలో మంగళవారం ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున బీమా సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మోటమర్రి శ్రీనివాసరావు, బ్యాంకు సీఎస్పీ ఉరిగిటి కమల, సర్పంచ్ బాదపు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నియంత్రణకు 'కిల్‌కారీ'

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కిల్‌కారీ యాప్ సేవలు ఉపయోగపడతాయని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. స్థానిక పిహెచ్‌సి ఆవరణలో మంగళవారం ఆశా డే నిర్వహించారు. కిల్‌కారీ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాలపై అప్రమత్తం చేసేందుకు కిల్‌కారీ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ దేవకాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.ఉమామహేష్, వి సీతామహాలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
బుధవారం 5 ఏప్రిల్ 2023

ఆరు ఆర్‌బికెల నిర్మాణం పూర్తి...

ప్రారంభానికి ఎదురుచూపులు!

సుంకపూరు రైతు భరోసా కేంద్రం

పనుల్లోనూ, ప్రారంభించడంలోనూ నిర్లక్ష్యమే

అధికారులు, నేతల తీరుపై విమర్శల వెల్లువ

ప్రజాశక్తి - కోటవురట్ల : మండలంలో ఒకవైపు ముక్కుతూ.. మూలుగుతూ ..పలు రైతుభరోసా కేంద్రాల నిర్మాణం జరుగుతూంటే, నిర్మాణం పూర్తయిన కొన్నింటినైనా ప్రారంభించకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలవ్యాప్తంగా 18 సచివాలయాల్లో రైతు భరోసా కేంద్రాలు నిర్మాణం చేపట్టగా, వాటిలో ఆరు రైతు భరోసా కేంద్రాల నిర్మాణం పూర్తయినా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు, మండలంలో పాములవాక, సుంకపూరు, కైలాసపట్నం, లింగాపురం, వెంకటాపురం, బోడపాలెం గ్రామాల్లో ఆర్‌బికెల నిర్మాణం పూర్తయ్యాయి. ఇంతవరకు కేవలం అన్నవరం, పొందూరు రైతు భరోసా కేంద్రాలు మాత్రమే ప్రారంభానికి నోచుకున్నాయి. రైతు భరోసా కేంద్రాలకు వసతి లేక ఇబ్బందులు పడుతుంటే, మంజూరైన వాటిని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాల్సిన యంత్రాంగం ఆ పనులు చేపట్టకపోగా, మరోవైపు పూర్తి చేసిన వాటిని వినియోగంలోకి తేకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. మిగిలిన వాటిల్లో పది రైతు భరోసా కేంద్రాలు శ్లాబ్ నిర్మాణం పూర్తికాగా, పునాదుల స్థాయిలో మాత్రం రాజుపేట, రామచంద్ర పాలెం, చిన్న బొడ్డేపల్లి,

పాములపాక రైతు భరోసా కేంద్రం

కైలాసపట్నం రైతు భరోసా కేంద్రం

దర్శనమిస్తున్నాయి. అధికారులు కేంద్రాలను సందర్శించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రకటనలు గుప్పించి వెళ్ళిపోతున్నారే గానీ, చేసిన పనులకు బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని గుత్తేదారులు వాపోతున్నారు, బిల్లులు చెల్లించక పోవడం కారణంగానే నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. పూర్తయిన వాటికి కూడా బిల్లులు చెల్లించకపోవడం వల్లే ప్రారంభానికి ఇవ్వడం లేదా? లేకుంటే అన్నీ సిద్ధమైనా అధికారులు, నేతలకు తీరుబాటు లేక వీటిని ప్రారంభించడం లేదాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైభవంగా గ్రామదేవతల పండగలు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం గ్రామ దేవతల పండగలు ఘనంగా జరుపుకున్నారు. అన్నవరం గ్రామంలో సూరమ్మ తల్లి పండగ, నీలిగుంటలో పరదేశమ్మ అమ్మవారి పండగ, చౌడువాడలో చిట్టి పైడితల్లి అమ్మవారి పండగ, పందూరు గ్రామంలో ఇందేశమ్మ తల్లి పండగను ఆయా గ్రామాల ప్రజలు, పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దల సహకారంతో జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు. గ్రామదేవతల పండుగల సందర్భంగా ఇతర ప్రాంతాలకు ఉపాధి, ఉద్యోగాల రీత్యా వెళ్ళిన వారు, చదువుకున్న విద్యార్థులంతా గ్రామాలకు చేరుకోవడంతో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. పలువురు అమ్మవార్లను దర్శించుకుని తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పండగల సందర్భంగా ఆయా గ్రామాలన్నీ విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందాయి, పండగల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రామదేవతల పండుగ కోలాహలం

మహిళల జీవనోపాధికి 'ఆసరా'

పలుచోట్ల మహిళలకు చెక్కుల పంపిణీ



రోలుగుంటలో చెక్ పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

ప్రజాశక్తి-రోలుగుంట : మహిళల జీవనోపాధి మెరుగుపడటం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం ప్రవేశపెట్టి, మూడేళ్లుగా ద్వారా మహిళలకు ఆర్థికసాయం అందిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం మండలంలో 10783 మందికి రూ.7 కోట్ల 51లక్షల ఆసరా ఆర్థికసాయాన్ని ద్వారా మహిళలకు చెక్‌రూపంలో అందజేశారు. రోలుగుంట జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడవ విడత వైయస్సార్ ఆసరా పథకం కింద పొదుపు సంఘాల ఖాతాల్లో ఆర్థికసాయాన్ని వేశామన్నారు. సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు సీఎం జగన్‌కు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల రమణమ్మ, మాజీ ఎంపిపి శెట్టి సత్యనారాయణ, ఎంపిటిసిలు, సర్పంచులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సబ్బవరం : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదీప్‌రాజ్ మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గంలో ఆసరా పథకం కింద 173 కోట్లు రూపాయలు ద్వారా మహిళలకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, వైస్ ఎంపీపీలు శరగడం ర్యూన్నీలక్ష్మీ రాణి, చొక్కాకుల గోవింద, వైసీపీ నాయకులు కోటన రాము, బోకం రామునాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, సబ్బవరపు ముత్యాలయుడు, క్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. స్థానిక రావు గోపాలరావు కళాక్షేత్రంలో మంగళవారం పట్టణంలోని 11 వేలమంది ద్వారా మహిళలకు రూ.10వేల కోట్ల ఆసరా చెక్కును విడుదల చేశారు. అనంతరం వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రికి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక విపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అనకాపల్లి నుంచే అమర్నాథ్ పోటీ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, కొణతాల నీలిమ భాస్కర్, జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి, డాక్టర్ విష్ణుమూర్తి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసీపీ నాయకులు జాజుల రమేష్, మళ్ల బుల్లిబాబు, కొణతాల మురళీకృష్ణ, బొడ్డేడ శివ పాల్గొన్నారు.

సబ్బవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

అనకాపల్లిలో ఆసరా చెక్ అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్

నేడు మూడో విడత ఆసరా పంపిణీ

కశింకోట : కశింకోటలో బుధవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ చేతులు మీదుగా ద్వారా మహిళలకు ఆసరా మూడు విడత పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్‌పిపి కలగా లక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

వివాదాస్పద భూమిలో లేఅవుట్ పనుల నిలిపివేత

చదును చేసే పనులను అడ్డుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి- గొలుగొండ : ఆర్‌డిఒ కోర్టులో వివాదంలో ఉన్న భూమిలో లేఅవుట్ కోసం చదును చేస్తున్న పనులను గొలుగొండ రెవెన్యూ, పోలీస్ అధికారులు మంగళవారం నిలిపివేశారు. మండలంలో గొలుగొండ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 490లో 3.63 ఎకరాల భూమి కోసం చేపల వెంకయ్యమ్మ వారసులు కొన్నేళ్లుగా గొడవ పడుతున్నారు. రెండేళ్లుగా ఈ భూమి వివాదం నర్సీపట్నం ఆర్‌డిఒ కోర్టులో కేసు నడుస్తోంది. అయితే వారసుల్లో ఒక వర్గానికి చెందిన వారు కోర్టులో భూ వివాదం ఉన్నప్పటికీ భూమిని అమ్మకానికి పెట్టి, రెండు రోజులుగా యంత్రాలతో భూమిని లేఅవుట్ కోసం సిద్ధం చేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన రెండో వర్గం వారు పనులను అడ్డగించి స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు సహకారంతో పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పనులను నిలిపివేసి వాహనాలను పంపించేశారు. భూమికి సంబంధించిన వివాదం కోర్టులో ఉన్నందున వివాదం తేలిన తర్వాతే భూమిలో ఎటువంటి పని అయినా చేపట్టాలని, అప్పటివరకు రెండు వర్గాల వారు భూమిలోనికి అడుగుపెట్టడానికి వీలులేదని అధికారులు హెచ్చరించారు. ఈ భూముల ఎవరైనా పనులు చేపడితే వారిపై చర్యలు తీసుకుంటామని రెవెన్యూ పోలీస్ అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ నాగరాజు, ఎస్ఐ అప్పారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

త్వరితగతిన ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం

మాట్లాడుతున్న ఎంపిడిఒ సీతారామరాజు

ప్రజాశక్తి- నక్కపల్లి : ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియను త్వరతగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ సీతారామరాజు అన్నారు. మంగళవారం మండలంలోని డిఎల్ పురం సచివాలయాన్నిసందర్శించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీలతో సమావేశం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులకు ఇకపైన నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వీసెస్, ఈ సర్వీసెస్ నగదు జమ చేయుట, స్కిల్ డెవలప్మెంట్ యాప్ డౌన్‌లోడ్ సంబంధించిన అంశాలపై సమీక్షించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించే సేవలు సకాలంలో అందించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు బాధ్యతగా విధులు నిర్వహించి, సకాలంలో పనులను పూర్తి చేయాలన్నారు. ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు .

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని కొత్తపల్లి బుచ్చయ్యపేట గ్రామ శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరును మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఎస్ఐ ఆదినారాయణరెడ్డి తెలిపిన వివరాలివి. ట్రాక్టర్ డ్రైవర్ కం ఓనర్ అయిన కోటిని రాజాబాబు కె.బుచ్చయ్యపేట శివారు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌తో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేశామన్నారు. ట్రాక్టర్ సీజ్ చేశామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆదినారాయణరెడ్డి తెలిపారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

అయ్యన్నపాత్రుడును కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడులను మర్యాదపూర్వకంగా కలిసి, వారిని సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్యనారాయణ, సెక్రెటరీ లోకా లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ సూరిబాబు, ట్రెజరర్ గోవర్ధన్ గిరి, జాయింట్ సెక్రటరీ వెంకట రమణ, లైబ్రరీ ప్రతినిధి గోవింద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు భగీరథరావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సయ్యద్ వలీ, స్పోర్ట్స్, కల్చరల్ ప్రతినిధి ఎన్.కృష్ణ, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి- నక్కపల్లి : చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వాడుకలోకి తీసుకొచ్చి బంగారమ్మపేటను చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపిడిఒ సీతారామరాజు సూచించారు. మంగళవారం ఇఒపిఆర్‌డి వెంకటనారాయణతో కలిసి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు .త్వరతగతిన పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి నరసింహారావుకు సూచించారు. నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. వేగంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాలికలకు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ

తైక్వాండోలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి నర్సీపట్నంలో శ్రీకారం చుట్టారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షణ అభియాన్ ఆధ్వర్యంలో బండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ సారధ్యంలో నర్సీపట్నం మండలంలో తైక్వాండో శిక్షణ ప్రారంభించారు. పెద్ద బొడ్డేపల్లి హైస్కూల్, బలిఘట్టం హైస్కూల్, నర్సీపట్నం తురకబడి హైస్కూళ్లలో శిక్షణ ప్రారంభించారు. బాలికలకు ఆత్మరక్షణకు బాక్సింగ్, తైక్వాండోలో పతకాలు సాధించిన బొంతు మౌనిక, వేపాడ ప్రియాంక ఆధ్వర్యంలో బాలికలకు శిక్షణ కొనసాగుతోంది. మండలంలోని 20 హైస్కూళ్లలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. పెద్ద బొడ్డేపల్లి హైస్కూల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేతిరెడ్డి విజయ్‌కుమార్ శిక్షణను ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఊడి అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు బుల్లబ్బాయి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హలీం... రుచికి సలాం...

- పోషకాల్లోనూ మిన్న
- రంజాన్ సీజన్‌లో విశేషంగా అమ్మకాలు
- ముస్లిములతో పాటు ఇతరులూ తినేందుకు ఆసక్తి
- మూడు వెరైటీ రుచుల్లో అందుబాటులో...
- ఫిథా అయిపోతున్న జనం

ప్రజాశక్తి- కలెక్టరేట్: హలీం రుచికి ఎవరైనా సలామ్ కొట్టి గులామ్ కావాల్సిందే. ఒకసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపించే రుచి దీనిది. సంవత్సరంలో ఒక్క రంజాన్ మాసంలోనే ఎక్కువగా లభించే శక్తివంతమైన (హై హెల్దీ), ఆహారం. దీని పేరు హలీమ్. హైదరాబాద్‌లో ప్రసిద్ధి పొంది, ఆ తరువాత విశాఖనగరంలోనూ అంతే పేరు తెచ్చుకున్న వంటకం బహుశా ఇదేనేమో! హైదరాబాద్ బిర్యానీ తరువాత విశాఖ వాసులు అంత ఎక్కువగా భార్యాపిల్లలతో హలీం సెంటర్లకు వెళ్లి దీన్ని తింటుంటారు. ఇటు అనకాపల్లి, అటు విజయనగరం జిల్లాలకు చెందిన వారు కూడా అనేకమంది ఇక్కడకు వచ్చి హలీమ్ రుచి చూస్తారు.

నవాబుల కాలంలో..

హైదరాబాద్ ఆరో నవాబు మహబూబ్ అలీఖాన్‌కు అప్పటి అరబ్ దియాస్సారా హలీమ్‌ను పరిచయం చేశాడు. అప్పట్లో హలీమ్ నాలుగు రకాల దినుసులు మాత్రమే వాడేవారు. ఏడో నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ సూచనలతో ఆస్థాన వంటవారు బిర్యానీకి వాడే దినుసులతో హలీం తయారు చేశారు. ఇది పాత హలీం కంటే రుచిలో మేటిగా, శక్తినివ్వడంలో మరింత మెరుగ్గా తయారైంది. అప్పటి నుంచీ ఈ వంటకం హైదరాబాద్ నుంచి విదేశాలకు ఎగుమతి కూడా అవుతుంది. అరబ్ దేశం నుంచి వచ్చిన ఈ వంటకం తిరిగి అక్కడికే ఎగుమతి అవుతూండటం విశేషం. ఇప్పుడు అమెరికా బ్రిటన్‌తో సహా 30 దేశాల్లోని ప్రజలు హలీం రుచులను ఆస్వాదిస్తున్నారు.

మూడు రుచుల్లో హలీం

చికెన్, మటన్, వెజిటబుల్ అనే మూడు వెరైటీలలో హలీం తయారు చేస్తారు. హలీమ్ తయారీలో స్వచ్ఛమైన నెయ్యి, వెన్న, గోధుములు, జీడిపప్పు, బాదం, పిస్తా, షాజీరా, యాలకులతో పాటు సన్నగా తరిగి నేతిలో వేయించిన ఉల్లిపాయలు, పుదీనా పదార్థాలు వాడతారు. హైదరాబాద్ హలీమ్ 2010లో భారతదేశం జియోగ్రాఫికల్ ఇండికేషన్ స్టేటస్ (జిఐఎస్)లో గుర్తింపు పొందింది. రంజాన్ మాసంలో అంతర్జాతీయ ఫుడ్ బిజినెస్‌లో అత్యధికంగా అమ్ముడుపోయే ఆహార పదార్థంగా హలీమ్ ప్రఖ్యాతి పొందింది.

అత్యధిక పోషకాలున్న ఆహారం

రుచిలోనే కాదు, పోషక విలువల్లో కూడా హలీమ్‌కు సాటి ఏదీ లేదు. అత్యధిక పోషకాలున్న ఆహారం ఇది. హైప్రొటీన్లు, కేలరీలు, కాల్షియం అధికంగా ఉన్నాయని న్యూట్రిషియన్స్ చెబుతుంటారు. శరీరంలో లోపించే విటమిన్‌లను సమద్ధిగా అందించే దివ్య ఔషధం హలీమ్. అందుకే కఠినమైన ఉపవాస దీక్ష చేసే ముస్లిములు తక్షణ శక్తి కోసం ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్‌గా సాయంత్రం వేళల్లో హలీమ్‌ను ఆహారంగా తీసుకుంటారు. దీంతో శరీరంలో శక్తి పునరుత్తేజితం అవుతుంది. మళ్లీ సహర్ నుంచి ఉపవాస దీక్ష చేయడానికి శక్తినిస్తుంది.

జగదాంబ జంక్షన్ లో జోరుగా అమ్మకాలు

నగరంలోని జగదాంబ జంక్షన్, ఇతర వివిధ ప్రదేశాలలో హలీం విక్రయించే దుకాణాలు మూడు వరకు ఉన్నాయి. అలాగే అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు చిన్నారు జంక్షన్‌లో హలీం విక్రయ కేంద్రం ఉంది.చికెన్ హలీమ్ ఒక కప్పు రూ.200, మటన్ హలీం రూ.300, ప్లేటు చికెన్ హలీమ్ రూ.90, మటన్ హలీమ్ రూ.120, వెజిటేబుల్ హలీమ్ రూ.50కి అమ్ముతున్నారు. హలీమ్ తిన్న తర్వాత ఎవరైనా సరే స్పెషల్ హలీమ్ డ్రింకులను తాగకుండా వెళ్లరు. ఫ్రూట్ సలాడ్, ఫలుడా, డ్రైఫ్రూట్ ఐస్‌క్రీమ్, షర్బత్, జీరా సోడా వంటి వాటిని తీసుకుంటారు. వీటికి కూడా మంచి డిమాండ్ ఉంది.

తయారీ ఇలా...

హలీమ్ తయారీ చాలా కష్టంతో కూడుకున్న ప్రక్రియ.. దీని తయారీకి ఇటుకలతో తయారు చేసిన బట్టీలో మంట వద్ద 10 నుంచి 12 గంటల పాటు ఇద్దరు మాస్టర్లు శ్రమ పడాల్సి ఉంటుంది. చిన్నపాటి మంటపై ఇద్దరు వ్యక్తులు పొడగాటి కర్రతో తిప్పుతూ ఉండాలి. ఏ మాత్రం అడుగంటినా రుచి పాడవుతుంది. హలీమ్ తయారీని తెల్లవారుజామున ప్రారంభిస్తే సాయంత్రం 4 గంటలకు అందించగలరు. పెద్ద పొయ్యి మీద పెద్ద బానలు పెట్టి, ఒక్కో బానలో 10 కేజీల వరకూ హలీమ్ వండుతారు. రంజాన్ మాసంలో ప్రతిరోజూ 10 కేజీల చికెన్, 10 కేజీల మటన్,10 కేజీల వెజిటబుల్ హలీమ్ తయారు చేస్తామని జగదాంబ జంక్షన్‌లోని హలీం సెంటర్ నిర్వాహకుడు సత్తార్ తెలిపారు.

నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

కమిషనర్‌కు రాజీనామా పత్రాన్ని సమర్పిస్తున్న ఆదిలక్ష్మి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ఎట్టకేలకు తన పదవికి రాజీనామా చేసారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పదవులను వంతులవారీగా చేపట్టాలని వైసిపి పెద్దమనుషుల సమక్షంలో కుదిరిన ఒప్పందం మేరకు తాజా రాజీనామా చేసినట్లు సమాచారం.

మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి రాజీనామా పత్రాన్ని ఆమె అన్నయ్య గుడబండి నాగేశ్వరరావు తీసుకెళ్లి, ముందుగా స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్‌కు చూపించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు రాజీనామా పత్రాన్ని అందించి, ఆమోదించాలని కోరారు. సోమవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ తన పదవికి రాజీనామా చేయగా, ఇపుడు చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి కూడా రాజీనామా పత్రాన్ని సమర్పించడంతో ఇటీవల మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రచారానికి తెరపడింది.

ఈ సందర్భంగా ఆదిలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మాటే శిరోధార్యమని, ఇప్పటివరకు తనకు సహకరించిన పెద్దలు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తమరాన నాయుడు, గుడబండి నాగేశ్వరరావు, మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఇద్దరూ రాజీనామాలు సమర్పించడంతో వాటిని ఆమోదిస్తే కొద్దిరోజులు ప్రత్యేకాధికారి పాలనలో మున్సిపాలిటీలో నడవనుంది. ఆ తర్వాత చైర్ పర్సన్‌గా బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌గా కోనేటి రామకృష్ణ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని వైసిపి వర్గాలు అంటున్నాయి..

తాగునీటి వృథాకు చెక్

మరమ్మతుకు ముందు...

ప్రజాశక్తి -కోటవురట్ల : మండల కేంద్రం సీతారామరాజు నగర్ వద్ద తాగునీటి వథాకు సచివాలయ అధికారులు చెక్ చెప్పారు. 'వృథాగా పోతున్న తాగునీరు' కథనానికి సచివాలయ అధికారులు స్పందించారు. నీరు వథాగా పోతున్న కుళాయి పాయింట్ వద్ద టాప్ అమర్చారు. దీంతో ఆయా ప్రాంత కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు,

ట్యాప్ బిగించిన తర్వాత...

కస్తూర్బా విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ

గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకుల డిమాండ్

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చిరంజీవి

ప్రజాశక్తి-రోలుగుంట : గొలుగొండ మండలం చోద్యం కాలువలో అనుమానాస్పదంగా శవమై తేలిన రోలుగుంట కస్తూరిబాయి పాఠశాల 9వ తరగతి విద్యార్థి చిన్నారి మరణంపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకులు ఈరెల్లి చిరంజీవి కోరారు. నాలుగు రోజుల క్రితం మృతి చెందిన రోలుగుంట కస్తూర్బా పాఠశాల విద్యార్థిని కుటుంబసభ్యుల గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకులు పరామర్శించారు. అడ్డసరంలోని చిన్నారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తెకు జరిగిన అన్యాయం ఎవరికీ జరగకూడదని, దానికోసమైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ అనుమానస్పదంగా చనిపోయిన చిన్నారి మృతిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.